This Question Paper contains 4 Printed Pages.]

# 16T(A)

## MATHEMATICS, Paper - II

*(Telugu version)*

**Parts A and B**

***Time : 2½ Hours]*** ***[Maximum Marks : 50***

**Instructions :**

1. *Answer the questions under **Part-A** on a separate answer book.*
2. *Write the answers to the questions under **Part-B** on the Question Paper itself and attach it to the answer book of **Part-A**.*

---

## Part - A

**Time : 2 Hours** **Marks : 35**

### SECTION - I

*(Marks : 5×2=10)*


సూచనలు :

1. ఈ క్రింద ఉన్న **A** మరియు **B** గ్రూపులలో ఒక్కొక్కదాని నుండి కనీసం రెండు ప్రశ్నల చొప్పున మొత్తం ఐదు ప్రశ్నలకు సమాధానములు రాయండి.
2. ప్రతి ప్రశ్నకు రెండు మార్కులు.

### GROUP - A

(సరూప త్రిభుజాలు, వృత్తానికి స్పర్శరేఖలు మరియు ఛేదనరేఖలు, క్షేత్రగణితం)

1. ఇచ్చిన పటములో '$x$' యొక్క ఏ విలువలకు $DE \parallel AB$ అగును?
   $AD = 8x + 9$, $CD = x + 3$, $BE = 3x + 4$, $CE = x$




2. 9 సెం.మీ. వ్యాసార్థము గల వృత్తానికి, దాని కేంద్రం నుండి 15 సెం.మీ. దూరంలో గల బిందువు నుండి గీయబడిన స్పర్శరేఖ పొడవును కనుగొనండి.

3. 6 సెం.మీ. భూవ్యాసార్థము, 7 సెం.మీ. ఎత్తు కలిగిన వృత్తాకార శంఖువు యొక్క ఘనపరిమాణము కనుగొనండి.

4. 2.1 సెం.మీ. వ్యాసార్థము కల్గిన గోళము యొక్క ఘనపరిమాణమును కనుగొనుము.
($\pi = \frac{22}{7}$ ను ఉపయోగించండి.)

## GROUP - B

(త్రికోణమితి, త్రికోణమితి అనువర్తనాలు, సంభావ్యత, సాంఖ్యకశాస్త్రం)

5. $\cos A = \frac{12}{13}$ అయిన $\sin A$ మరియు $\tan A$ ల విలువలను కనుగొనుము.

6. ఒక బాలుడు ఒక విద్యుత్ స్తంభం అడుగు భాగానికి 8 మీటర్ల దూరం నుండి, విద్యుత్ స్తంభం పై భాగాన్ని $60^\circ$ ఊర్ధ్వకోణంతో చూసిన, ఆ స్తంభం ఎత్తు ఎంత ?

7. ఒక సంచిలో 5 ఎరుపు, 8 తెలుపు బంతులు గలవు. ఆ సంచి నుండి యాధృచ్ఛికంగా ఒక బంతిని తీస్తే అది *(i)* తెలుపు బంతి అయ్యే, *(ii)* తెలుపు బంతి కాకుండా వుండే సంభావ్యత ఎంత ?

8. ఒక వర్గీకృత దత్తాంశమునకు మధ్యగతం కనుగొనుటకు సూత్రం వ్రాసి, అందులోని పదాలను వివరించండి.

## SECTION - II

*(Marks 4×1=4)*

సూచనలు:

*1.* ఈ క్రింది <u>ఆరు</u> ప్రశ్నలలో ఏవైనా <u>నాలుగు</u> ప్రశ్నలకు సమాధానములు రాయండి.

*2.* ప్రతి ప్రశ్నకు <u>ఒక</u> మార్కు.

9. సరూప త్రిభుజాలు అనగా నేమి?

10. 3.5 సెం.మీ. వ్యాసార్థము గల అర్థగోళం ఘనపరిమాణం కనుగొనండి.

11. ఒక నాణెమును ఒకసారి ఎగురవేసినపుడు బొమ్మ పడే సంభావ్యత మరియు బొరుసు పడే సంభావ్యత ఎంత ?

12. 5, 6, 9, 6, 12, 3, 6, 11, 6, 7 ల బాహుళకం ఎంత ?

13. $\tan A = \frac{3}{4}$ అయితే $\sin A$ ఎంత ?

14. మొదటి '$n$' సహజ సంఖ్యల సగటును కనుగొనుము.

## SECTION - III

*(Marks 4×4=16)*

సూచనలు:

1. ఈ క్రింద నున్న **A** మరియు **B** గ్రూపులలో ఒక్కొక్కదాని నుండి రెండు ప్రశ్నల చొప్పున మొత్తం నాలుగు ప్రశ్నలకు సమాధానములు రాయండి.
2. ఒక్కొక్క ప్రశ్నకు **4** మార్కులు.

## GROUP - A

(సరూప త్రిభుజాలు, వృత్తానికి స్పర్శరేఖలు మరియు ఛేదనరేఖలు, క్షేత్రగణితం)

**15.** పైథాగరస్ సిద్ధాంతమును వ్రాసి నిరూపించండి?

**16** ఒక సమాంతర చతుర్భుజములో వృత్తము అంతర్లిఖించబడిన, అది సమచతుర్భుజము అగునని చూపండి.

**17.** 10 సెం.మీ. వ్యాసార్థముగా గల వృత్తములో ఒక జ్యా కేంద్రము వద్ద లంబకోణాన్ని ఏర్పరిస్తే, కింద ఇవ్వబడిన వృత్తఖండాల వైశాల్యాలు కనుగొనండి. ($\pi = 3.14$ అని తీసుకోండి)

*(i)* అల్ప వృత్త ఖండము  *(ii)* అధిక వృత్త ఖండము

**18.** ఒక ధాన్యపు రాశి 12 మీ. భూవ్యాసము మరియు 8 మీటర్ల ఎత్తు కల్గిన శంఖువు వలె యున్నది. అయితే దాని ఘనపరిమాణము ఎంత? ఆ ధాన్యపు రాశిని కప్పడానికి కావలసిన గుడ్డ పరిమాణము ఎంత ? ($\pi = 3.14$)

## GROUP - B

(త్రికోణమితి, త్రికోణమితి అనువర్తనాలు, సంభావ్యత, సాంఖ్యకశాస్త్రం)

**19.** $\operatorname{cosec}\theta + \cot\theta = k$ ఐతే $\cos\theta = \dfrac{k^2-1}{k^2+1}$ అని చూపండి.

**20.** 30 మీటర్ల ఎత్తు గల ఒక గుడి పైభాగాన్ని, దాని ఇరువైపులా వున్న ఇద్దరు వ్యక్తులు $30^\circ$ మరియు $60^\circ$ ఊర్ధ్వ కోణాలలో పరిశీలిస్తే ఆ ఇద్దరు వ్యక్తుల మధ్య దూరం ఎంత?

**21.** బాగా కలుపబడిన పేకముక్కల కట్ట (52) నుండి యాదృచ్ఛికంగా ఒక కార్డు తీస్తే అది క్రింది కార్డు అగుటకు సంభావ్యతలు లెక్కించండి.

*(i)* ఎరుపు రాజా;  *(ii)* ముఖ కార్డు;  *(iii)* హృదయం గుర్తుగల జాకీ;

*(iv)* ఎరుపు ముఖ కార్డు;  *(v)* స్పేడ్;  *(vi)* డైమండ్ గుర్తుగల రాణి

22. క్రింది విభాజన పట్టికలో 30 మంది విద్యార్థుల బరువులు ఇవ్వబడ్డాయి. వారి బరువుల మధ్యగతము కనుగొనండి.

| భారము (కి.గ్రా.) | 40-45 | 45-50 | 50-55 | 55-60 | 60-65 | 65-70 | 70-75 |
|---|---|---|---|---|---|---|---|
| విద్యార్థుల సంఖ్య | 2 | 3 | 8 | 6 | 6 | 3 | 2 |

## SECTION - IV

*(Marks 5×1=5)*

సూచనలు :

1. క్రింది ప్రశ్నలలో ఒక్క ప్రశ్నకు మాత్రమే సమాధానం వ్రాయండి.
2. ఆ ప్రశ్నకు 5 మార్కులు.

23. 4 సెం.మీ., 5 సెం.మీ., 6 సెం.మీ. కొలతలతో ఒక త్రిభుజాన్ని నిర్మించండి. దీనితో సరూపంగా వుంటూ ఈ త్రిభుజ భుజాలకు $\frac{2}{3}$ రెట్లు అనురూప భుజాల కొలతలు కలిగిన త్రిభుజాన్ని నిర్మించండి.

24. ఒక చెట్టు గాలికి విరిగి, విరిగిన పై భాగము భూమికి 30° ల కోణం చేస్తూ భూమిపై పడింది. చెట్టు అడుగు భాగం నుండి, క్రింద పడిన చెట్టుకొన మధ్యదూరం 6 మీటర్లు. చెట్టు విరగక ముందు ఆ చెట్టు ఎత్తు ఎంత?